క్లుప్తంగా

అరుణాచలంకు ఆర్టీసీ ప్రత్యేక బస్సు

వేములవాడఅర్బన్: వేములవాడ ఆర్టీసీ డిపో నంచి జూలై 8న తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షిణకు బస్సు నడపనున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ 8న సాయంత్రం బయలుదేరి 9న రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. మళ్లీ 10న సాయంత్రం బయలుదేరి 11 రాత్రి వేములవాడకు చేరుకుంటుందన్నారు. ఒక్కో వ్యక్తికి రూ. 4,700 టికెట్ ఉంటుందన్నారు. భక్తులు టీజీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసుకోవాలని ఆయన కోరారు.

పథకాల అమలులో నిర్లక్ష్యం



మాట్లాడుతున్న మూశం రమేశ్

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గంపై చిన్నచూపు చూస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ విమర్శించారు. ఆదివారం బీవైనగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రెస్‌మీట్లో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలులో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే నిరుపేదలు ఇసుక కొరతతో ఇబ్బంది పడుతున్నారన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ట్రాక్టర్ ఇసుక ధర రూ.1500 పలుకుతుంటే సిరిసిల్ల నియోజకవర్గంలో రూ. 4 వేలు ఎందుకు పలుకుతుందో అధికారులు తెలపాలన్నారు. డిమాండ్‌ను ఆసరా చేసుకుని ధరలు పెంచుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జూలై 1న సిరిసిల్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నల్దాస్ గణేశ్, నాయకులు మిట్టపల్లి రాజమౌళి, రాపల్లి రమేశ్, కోలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


కోల శాన్వి

ఇల్లంతకుంట: మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన కోల శాన్వి రాష్ట్ర క్రీడల పాఠశాలలో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్ గౌడ్ ఆదివారం తెలిపారు. ఆమె ఎంపికపై మండల ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

పార్టీ బలోపేతానికి కృషి


మాట్లాడుతున్న నాయకులు

కోనరావుపేట: మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ హాజరై మాట్లాడారు. నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు యూత్ కాంగ్రెస్ ముందుంటుందన్నారు. పథకాలను అర్హులైన వారికి అందేలా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అబ్బసాని దినేష్, మూలిగే నవీన్, నక్క నవీన్, సూర్య ప్రశాంత్, బానోత్ అరుణ్, నవీన్, కూర నవీన్, సృజన్, చల్ల మురళి, డప్పుల కార్తీక్, గడ్డం శేఖర్, శ్రీకాంత్, మధుసూదన్ రెడ్డి, రాకేశ్, సతీశ్, గణేశ్, వేణు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు పూజలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు వనభోజనాల కోసం అడవిబాట పట్టారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. మండలకేంద్రంలో శ్వేత మున్నూరుకాపు సంఘం సభ్యులు ఆదివారం ఎల్లమ్మ ఆలయం వద్ద పూజలు చేసి అక్కడే వనభోజనాలు చేశారు. కార్యక్రమంలో శ్యామంతుల అనిల్, మేగి నర్సయ్య, దేవయ్య, రాములు, సత్తయ్య, నాగరాజు, మహిళలు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: ఆదివారం మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామస్తులు గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించి భక్తిశ్రద్ధలతో వనభోజనాలకు వెళ్లారు. ఏటా ఆషాఢ మాసంలో వనభోజనాలకు వెళ్తామని గ్రామస్తులు తెలిపారు.


వన భోజనాలు చేస్తున్న గ్రామస్తులు

‘యారన్’తో కార్మికులకు ఉపాధి

- ప్రభుత్వ విప్ చొరవతో ఏడాది క్రితం వేములవాడలో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న నేత కార్మికులు


వేములవాడ మార్కెట్ యార్డులో యారన్ డిపో

వేములవాడరూరల్: వేములవాడ మార్కెట్ యార్డులోని టెస్కో యారన్ డిపోతో కొందరి కార్మికులకు ఉపాధి దొరికింది. రోజుల తరబడి వ్యాన్ డ్రైవర్లకు కిరాయిలు లేక కుటుంబాలను పోషించేందుకు ఇబ్బంది పడేవారు. ఇప్పుడు ఈ డిపోతో రోజూ ఎంతో కొంతపని దొరకడంతో హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఏడాది క్రితం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నేతన్నల కోసం ఈ యారన్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేశారు. సిరిసిల్లలో ఏర్పాటు చేయాలని నేత కార్మికులు కోరినా ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ మార్కెట్ యార్డులో గెలిచిన కొన్ని నెలలకే ఇక్కడ ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి యారన్ డిపో వేములవాడలో ఏర్పాటు చేయడంతో ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లే నేతన్నలకు వాహనదారులకు ఎంతో ఉపాధి దొరుకుతుంది. గతంలో కిరాయిలు లేక ఫైనాన్స్‌లు, ఇంటి అద్దెలు, పిల్లల చదువులకు కూడా ఇబ్బంది పడేవారమని, ప్రస్తుతం ఈ డిపోతో రోజూ కిరాయి దొరకడంతో ఆదాయం వస్తుందని తెలుపుతున్నారు.

చేతినిండా పని


కార్మికులకు పనుల్లేక ప్రతిరోజు ఎదురుచూసేవారు. ప్రస్తుతం యారన్ డిపో రావడంతో ప్రతిరోజు పనులు దొరుకుతున్నాయి. ఇక్కడ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతంలో కార్మికులకు ఉపాధి లభించింది.
– గుండం బాలయ్య, హమాలీ

ఉపాధి దొరికింది


పత్తి లోడు, వడ్ల సీజన్ అప్పుడు మాత్రమే పనులు ఉండేవి. మిగతా రోజుల్లో హమాలీలు ఖాళీగా ఉండేవాళ్లం. ఎమ్మెల్యే యారన్ డిపో మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేయడంతో పనులు దొరుకుతున్నాయి.
– పిట్టల భూమయ్య, హమాలీ

ఆనందంగా ఉంది


వ్యాన్ యజమానులం పనులు లేక ఇబ్బంది పడిన రోజులున్నాయి.యారన్ డిపోతో కొంత ఆదాయం వస్తుంది. వాహన కిస్తీలు, కుటుంబ పోషణకు ఇబ్బంది లేకుండా ఉంది. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది.
– విక్రమ్, వ్యాన్ యజమాని

సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మీసం లక్ష్మణ్

ఇల్లంతకుంట: జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను మధ్యాహ్న భోజన కార్మికులు విజయవంతం చేయాలని జిల్లా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ అన్నారు. మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో ఆదివారం మండల మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. మమత, లత, దేవక్క, రజిత, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

‘హామీలు అమలు చేయలేక అసత్య ఆరోపణలు’


మాట్లాడుతున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మాజీ మంత్రి కేటీఆర్‌పై కొంతమంది అసత్య ఆరోపణలు చేయడం పరిపాటిగా మారిందని, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ అందే సుభాష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. మీడియాను అడ్డం పెట్టుకుని సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చానళ్ల ద్వారా చేసిన తప్పుడు ప్రచారాన్ని ఆపి కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం అరెస్ట్ చేసిన తమ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలన్నారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, తిరుపతినాయక్, ప్రభునాయక్, పర్శరాం, నర్సింలు, దేవిలాల్, కల్‌నాయక్, గణేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలకు తరలిరావాలి

ఎల్లారెడ్డిపేట: జూలై 7న జరుగు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అన్ని గ్రామాల్లో పెద్దఎత్తున నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. ఎల్లారెడ్డిపేటలో ఆదివారం లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

భూమిపూజ


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కోనరావుపేట: జూలై 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి కోరారు. మండలంలోని సుద్దాలలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 7న అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దొబ్బల రాజయ్య మాదిగ, ఎమ్మార్వో మండల కార్యదర్శి దండు స్వామి మాదిగ, గ్రామ కులసంఘం నాయకులు దొబ్బల దేవయ్య మాదిగ, లింగయ్య మాదిగ, కాంతయ్య మాదిగ, రాజయ్య మాదిగ, సంజీవ్ మాదిగ, రాము మాదిగ, ప్రణయ్ మాదిగ, శంకర్ మాదిగ, రాజయ్య మాదిగ, బొడ్డు మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సత్యంకు వినతి


ఎమ్మెల్యే సత్యంకు వినతిపత్రం ఇస్తున్న యువకులు

బోయినపల్లి: వెంకట్రావుపల్లి యువకులకు ఓపెన్ జిమ్, వ్యాయామ పరికరాలు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ యువకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఆదివారం వినతిపత్రం అందించారు. ఇక్కడ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఇరువాల మహేందర్, ఇంద్రసేనారెడ్డి, నల్లాల శ్రీకాంత్, శివక్రిష్ణ, వెంకటేశ్, అఖిల్, నాగరాజు, బన్ని, శరత్, చరణ్, విఘ్నేష్, శివ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

ముస్తాబాద్: ప్రజాప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతోపాటు రైతులకు ఉచిత విద్యుత్, రైతుభరోసా, రూ.2లక్షల రుణమాఫీ చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు త్వరలోనే రాజీవ్ యువవికాసం ద్వారా రుణాలు అందుతాయన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒక్కటేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గత ఎంపీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే వస్తాయన్నారు. బీఆర్ఎస్‌కు స్థానిక ఎన్నికల్లో మరోసారి ఓటమి తప్పదన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బోయినపల్లి: బోయినపల్లి మండలం కొదురపాక జెడ్పీ పాఠశాలలో 1998–99లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

నేతన్నలకు సులభంగా బ్యాంకు ఖాతాలు

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని నేత కార్మికులు ఎంతోమందికి బ్యాంకు ఖాతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సామాజిక సేవకుడు వేముల మార్కండేయులు ఆదివారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని అనేక జాతీయ బ్యాంకులు ఖాతాలు ఇచ్చేందుకు ముందుకొస్తున్నాయన్నాయన్నారు. సులభంగా బ్యాంకు ఖాతాలను ఇచ్చేందుకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ (వేములవాడ రోడ్డులో), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సర్దార్ నగర్), బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ ఆఫీస్ పక్కన) బ్యాంకులు ముందుకు వచ్చాయన్నారు. ఆయా బ్రాంచిలో నేతన్నలకు సులభంగా బ్యాంకు అకౌంట్ ఓపెన్ చేస్తారని మార్కండేయులు తెలిపారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల 33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా సోమవారం, మంగళవారం రెండ్రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెస్ ఏఈఈ మధుకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరెళ్ల, సారంపల్లి, బస్వాపూర్, బాలమల్లుపల్లి, రామన్నపల్లి, బద్దెనపల్లి, దేశాయిపల్లి, మల్లాపూర్, రామోజీపేట గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

శ్రీనగర్‌కాలనీలో దొంగల సంచారం


శ్రీనగర్‌కాలనీలో ఓ ఇంటి ముందు సీసీ కెమెరాలో రికార్డు అయిన దొంగ దృశ్యం

సిరిసిల్లఅర్బన్: జిల్లా కేంద్రంలోని శ్రీనగర్‌కాలనీలో శనివారం రాత్రి దొంగలు సంచరించారు. కాలనీలోని ఓ ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలో రికార్డు అయిన దృశ్యం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాలనీవాసులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సోషల్ మీడియా గ్రూప్‌లలో మెసేజ్‌లు పెడుతున్నారు.

వృద్ధుడి అనుమానాస్పద మృతి

ఎల్లారెడ్డిపేట: మండలంలోని అల్మాస్‌పూర్‌లో ఆదివారం ఓ వృద్ధుడు అనుమానాస్పదంగా మృతిచెందినట్లు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు. అల్మాస్‌పూర్‌కు చెందిన ఉచ్చిడి భూపాల్‌రెడ్డి(64) కూతురు కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని పరిధిపేటకు చెందిన భోజయ్యగారి శ్వేత తన తండ్రికి ఫోన్ చేయగా సమాధానం ఇవ్వలేదు. పొలం వద్దకు వెళ్లాడనే అనుమానంతో ట్రాక్టర్ డ్రైవర్‌కు ఫోన్ చేయగా రాలేదని తెలిసింది. వెంటనే తన తండ్రి ఇంటి పక్కనే ఉన్న మంచాల బాలుకు సమాచారం అందించారు. బాలు వారింటికి వెళ్లి చూడగా భూపాల్‌రెడ్డి అనుమానాస్పదంగా పడి ఉన్నాడు. వెంటనే చల్ల శంకర్‌రెడ్డి, కూసంగి కృష్ణారెడ్డిలకు సమాచారం అందించారు. వారు వృద్ధుడిని లేపే ప్రయత్నం చేయగా నడుస్తూ అదుపుతప్పి కిందపడిపోవడంతో ప్రాణాలు పోయాయి. మృతుడి కూతురు శ్వేత ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్‌రెడ్డి తెలిపారు.

ఆహ్లాదం పంచుతున్న పూల చెట్లు



ముస్తాబాద్: పచ్చని చెట్లు, అందంగా విరబూసిన పూలతోటల చెట్లు. ఇదెక్కడో కాదు ముస్తాబాద్ -పోతుగల్ రహదారి. ముస్తాబాద్ నుంచి పోతుగల్ వరకు గత ప్రభుత్వం హరితహారంలో నాటిన మొక్కలు ఆహ్లాదం పంచుతున్నాయి. ఉదయం పూట వచ్చే పక్షుల కిలకిలరావాలతో రెండు కిలోమీటర్ల రహదారి కనువిందు చేస్తోంది.



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ నుంచి బండలింగంపల్లికి వెళ్లే పంచాయతీ రోడ్డు గుంతలమయంగా మారింది. గుంతలరోడ్డుతో వాహనాలు దెబ్బతింటున్నాయని, ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
శ్రీనివాస్, పీఆర్ ఏఈఈ: సెల్: 9441739444

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626


సిరిసిల్ల టౌన్: సిరిసిల్లలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఘనంగా పోచమ్మ బోనాలు

సిరిసిల్లటౌన్/గంభీరావుపేట/ఇల్లంతకుంట/రుద్రంగి: జిల్లాకేంద్రంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వందలాది సంఖ్యలో మహిళలు బోనాలతో ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు ఇల్లంతకుంట మండలం రేపాకలో రొండ్ల రెడ్డి సంఘం సభ్యులు, రుద్రంగి మండలకేంద్రానికి చెందిన పద్మశాలీ సంఘం సభ్యులు పోచమ్మ బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లమధ్య ఆలయానికి తరలివెళ్లి నైవేద్యం సమర్పించారు. పద్మశాలీ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. గంభీరావుపేట మండలకేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం, ఆర్యవైశ్య, బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మవారి బోనాల పండగను వైభవంగా నిర్వహించారు.


గంభీరావుపేట: బోనాలతో ఆలయానికి తరలివెళ్తున్న మహిళలు

అత్యవసరంలో ఆపద్బాంధవులు

- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా మండలకేంద్రానికి అంబులెన్స్ వితరణ
- ఫోన్ చేసిన వెంటనే క్షణాల్లో ఇంటికి
- గ్రామీణ ప్రజలకు భరోసా


గాయపడిన కానిస్టేబుల్‌కు చికిత్స అందిస్తున్న ఈఎంటీ (ఫైల్)

వీర్నపల్లి: దివంగత సీఎం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆలోచనతో గ్రామీణ ప్రాంతాలకు అంబులెన్సు సేవలు చేరువయ్యాయి. ఎవరికి ఏ ఆపదవచ్చినా ఫోన్ చేసిన క్షణాల్లోనే రయ్.. రయ్ అంటూ 108 వాహనం వచ్చేస్తుంది. మండలంలో 2021లో గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ప్రారంభమైన అంబులెన్సు సర్వీసు అత్యవసర సమయంలో ఆదుకుంటుంది.

గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా వితరణ

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా అంబులెన్సులను వితరణ చేశారు. 2021లో మండలకేంద్రానికి అంబులెన్సును కేటాయించి ప్రారంభించారు. ప్రాథమిక చికిత్సలో నిపుణులైన ఈఎంటీలను వాహనానికి కేటాయించారు. మారుమూల ప్రాంతాల్లో విధులు నిర్వహించే సమయంలో ప్రమాదం జరిగినా ఎవరూ సహాయం చేసేవారుండరు. ఫోన్ సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు బాసటగా నిలుస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన 25 మంది క్షతగ్రాతులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చారు. పురుగుల మందు, పాముకాటు, విద్యుత్ షాక్, కొవిడ్ సమయంలో విపత్కర పరిస్థితుల్లో ఉన్న ఎంతోమంది ప్రాణాలను రక్షించారు.

బాధితులకు అండగా


ప్రమాదాలు జరిగినప్పుడు చాలామంది ముందుకురావడానికి ఆలోచిస్తారు. అప్పుడే అంబులెన్సు పైలెట్‌గా చేయాలని నిర్ణయించుకున్నా. ఇప్పటివరకు ఎంతోమంది బాధితులను ఆసుపత్రికి తరలించా. వారి ప్రాణాలు కాపాడినందుకు ఆనందంగా ఉంది.
– బొస్త రాజశేఖర్, వీర్నపల్లి

ఇంటివద్దకే వాహనం


గతేడాది పురిటినొప్పులతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. వెంటనే ఇంటివద్దకు వాహనం వచ్చింది. వెంకటాపూర్ వద్ద వాహనం ఆపి ఈఎంటీ పురుడు పోశారు. నాకు ఆడబిడ్డ పుట్టింది.
– భూక్య శిల్ప, బంజేరు గ్రామం